మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# పాలమూరు ప్రాజెక్టులో అలసత్వమెందుకు?

## - టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 1 ప్రభాతవార్త:** 2009 ఎన్నికల్లో కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరుకు వలస వచ్చిన కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు ఆదరించి పట్టం కట్టి పార్లమెంట్‌కు పంపిస్తే ఆదరించిన పాలమూరును నట్టేట ముంచిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టులను ఆగం చేసి సాగునీటిని అందించకుండా దక్షిణ తెలంగాణకు దండుకుపోయి పాలమూరు భూములను ఎడారిగా మార్చడంతో పాలమూరులో పల్లేర్లు మొలుస్తున్నాయని, పాలమూరు జిల్లాలోని ప్రజలు బీఆర్ఎస్ పాలనలో వలసల బ్రతుకులతో జీవించాల్సిన దుర్భర్గమైన పరిస్థితి నెలకొందని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా డీసీసీ జిల్లా అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నీళ్లు, నిధులు, నియామకాలతో పాలమూరు ప్రజల ఆశీర్వాదంతో గద్దెనెక్కిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఏర్పాటు చేస్తే నేనే తెచ్చానని ప్రగల్భాలు పలుకుతూ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదం మరిచి కుటుంబ పాలన కొనసాగించి కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు పెంచుకున్నారే తప్ప తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని వంచన చేశారని ఆయన ఎద్దేవా చేశారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ కబంద హస్తాలలో కూరుకుపోయిందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కల్వకుంట్ల కుటుంబ హస్తాల్లో బంధీగా ఉన్న తెలంగాణను విముక్తి పరిచి అమరవీరుల ఆశయ సాధనను కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీశైలం, నాగార్జునసాగర్, నెట్టెంపాడు, భీమా, జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులను చెక్కు చెదరకుండా నిర్మించి సాగునీరు అందిస్తుంటే లక్షల కోట్లను మింగి కాళేశ్వరం ప్రాజెక్టును అతాలకుతలంగా నిర్మించడంతో గాలి వస్తే ఒక పిల్లర కృంగిపోయిందని, వరద వస్తే మరో పిల్లర్ పగిలిపోయిందని పిట్ట కథలు చెబుతూ తెలంగాణ ప్రజల ఆస్తులను దండుకొని కుభేరుడిలా ఆస్తులు పెంచుకుంటున్నారని దుయ్యబట్టారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయకుండా ఈ ప్రాంతానికి సాగునీరు అందించకపోవడంతో కల్వకుర్తి ప్రాంతం అభివృద్ధికి అమడ దూరంలో ఉందని, రానున్న ఎన్నికల్లో కసిరెడ్డి నారాయణరెడ్డి అఖండ విజయం సాధించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాంతం నుంచి సారథ్యం వహించి దేశ రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్న వంశీచంద్‌రెడ్డి పార్టీ గెలుపు కోసం ఎమ్మెల్యే టికెట్‌ను త్యాగం చేసి కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ అందించారని గుర్తు చేశారు. అనాటి నుంచే కల్వకుర్తి ప్రాంతానికి ప్రత్యేక స్థానం కలిగి ఉందని, కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలానికి చెందిన కీ॥శే॥ సూదిని జైపాల్‌రెడ్డి ఉత్తమ పార్లమెంటరీయన్ అవార్డను అందుకొని దేశ స్థాయి కల్వకుర్తి ఖ్యాతిని చాటారని ఆయన గుర్తు చేశారు. రైతులు, పేదల కోసం అనునిత్యం పోరాడిన ధ్యాప గోపాల్‌రెడ్డిని కల్వకుర్తి ప్రాంతం మరిచిపోదన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి మిడ్జిల్ మండల జెడ్పీటీసీగా రాజకీయ భవిష్యత్తును ప్రారంభిస్తే... సోనియమ్మ ఆదరించి తెలంగాణ రాష్ట్రానికి టీపీసీసీ అధ్యక్షులుగా నియమించారని, రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత నా భుజాలపైపెట్టిందని, ఆ బాధ్యతను మీ ప్రాంత బిడ్డగా విజయం సాధించేందుకు మీ అందరి అదరిభిమానాలు ఎల్లప్పుడు ఉండాలని ఆయన కోరారు.

# ఇందిరమ్మ రాజ్యంతో బడుగుల అభ్యున్నతి

## -సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



**కల్వకుర్తి, నవంబర్ 01 ప్రభాతవార్త:** అనాటి దివంగత ప్రధాని ఇందిరమ్మ రాజ్యంతోనే దేశ ప్రజల అభ్యున్నతి సాగుతుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ పాలనలో గిరిజన రిజర్వేషన్ కల్పించి గిరిజనులకు, నిరుపేదలకు భూములు పంపిణీ చేసి బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడిన మహనీయురాలు అని కొనియాడారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా డీసీసీ జిల్లా అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్ష తన, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇందిరమ్మ అడుగు జాడ ల్లోనే ఆమె మనువడు రాహుల్‌గాంధీ దేశ సమైక్యత కోసం కాశ్మీర్ నుంచి కన్యకుమారి వరకు జోడో యాత్రను నిర్వహించి గ్రామాల్లో నివసిస్తున్న ప్రజల కష్ట సుఖాలను తెలు సుకొని ప్రజల కష్టాలను కడతేర్చేందుకు వారికి అండగా ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. అనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఇందిరమ్మ ఇండ్లు భూ పంపిణీ వంటి పథకాలను ప్రవేశపెట్టి పేదోడి గృహకల్పనను సాకారం చేశారని ఆయన గుర్తు చేశారు. రాహుల్‌గాంధీ జోడోయాత్రలో రైతు, ప్రజల కష్టాలను తెలుసుకొని బీసీ జనగణన నిర్వహించాలని పార్లమెంట్‌లో ప్రసంగించారని, రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే బీసీ జనగణను నిర్వహించి బీసీలకు న్యాయం జరిగేలా చూసేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కల్వకుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభ కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోసమే ఈ సభను నిర్వహించామని, కల్వకుర్తి ప్రాంత ప్రజలు అభివృద్ధిని అకాంక్షించి కసిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కల్వకుర్తి ప్రాంతాన్ని నిరీ ర్వ్యం చేస్తూ ఈ ప్రాంత ఎమ్మెల్యే నిర్లక్ష్య ధోరణి వల్ల విద్య, వైద్యం అందకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, కసిరెడ్డి గెలుపుతోఈఇబ్బందులను తొలగిస్తామనిపేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో లంబాడీ తండాలు అత్యధికంగా ఉన్నాయని, అనాడు ఇందిరమ్మ గిరి జనుల కోసం ప్రత్యేక రిజర్వేషన్‌ను కల్పించి గిరిజనుల అభివృద్ధి కోసం పాటు పడిన విషయాన్ని గిరిజన సోదరులతో పాటు బడుగు, బలహీన వర్గాల ప్రజలు గుర్తు చేసుకొని కాంగ్రెస్ పార్టీకిమద్దతు తెలిపికసిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు.

# అభివృద్ధి కాంక్షించి పార్టీ మారాను..

## - ఆరు గ్యారెంటీలతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## - కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, నవంబర్ 01 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్సీగా కొనసాగుతున్నప్పటికి నన్ను నమ్ముకున్న కల్వకుర్తి ప్రజలను అభివృద్ధి పర్చలేకపోయానని మనస్థాపానికి గురై ఎమ్మెల్యేగా గెలుపొంది నా ప్రజల రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరానని కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తిలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభలో కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన 6గ్యారెంటీ పథకాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, దీంతో రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నిరంకుశతత్వం నుంచి బయట పడుతారని ఆయన పేర్కొన్నారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఎందుకు చేపట్టలేదని ఆయన ప్రశ్నించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే కల్వకుర్తి ప్రాంతానికి సాగునీరు అంది రైతన్నలు వ్యవసాయ సాగును విస్తృతంగా చేసేవారని, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం వహించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేశారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో ఆసుపత్రి అరకొరగా ఉండటంతో గత ఎన్నికల్లో 100 పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతున్న సందర్భంగా 100 పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని, ఇచ్చిన హామీను తుంగలో తొక్కి మరోసారి కల్వకుర్తి ప్రాంత ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, ఈ సారి కల్వకుర్తి ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను తరిమికొట్టాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీటిని అందించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. కల్వకుర్తిలో పీజీ, పాలిటెక్నిక్, 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి విద్య, వైద్యానికి ఇబ్బందులు లేకుండా చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సేవయే లక్ష్యంగా ముందుకు సాగుతూ నా ప్రాంత ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనందకుమార్, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కాంగ్రెస్‌నాయకులు సంజీవకుమార్‌యాదవ్, కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, జక్కుల చిన్న జంగయ్యయాదవ్, అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్యే యుద్ధం

- పోటీ దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ మధ్యే..
- ధరణితో కేసీఆర్ కుటుంబమే బాగుపడ్డది..
- 20లక్షల కుటుంబాలు నష్టపోయాయి..
- కేసీఆర్ కుటుంబ సభ్యులను ఈడీ ఎందుకు ప్రశ్నించదు..
- డబ్బులకు సంబంధించి శాఖలన్నీ కేసీఆర్ కుటుంబం వద్దే..
- మోడీ, కేసీఆర్ ఒక్కటే.. వారికి ఎంఐఎం తోడు..
- కల్వకుర్తి ప్రజాభేరీ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ



**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 1, ప్రభాతవార్త:** పోటీ దొరల తెలంగాణ , ప్రజల తెలంగాణ మధ్య నడుస్తున్నదని, సామాన్య, బడుగు బలహీన వర్గాలు కోరుకున్న తెలంగాణ ఇది కాదని, రాష్ట్రం ఏర్పడ్డాక కేవలం ఒకే కుటుంబం బాగుపడ్డదని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాభేరీ సభలో ఆయన ప్రసంగించారు. ప్రజల కలగన్న తెలంగాణను ప్రజల కలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రిలా కాకుండా ఒక రాజులా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. డబ్బులున్న శాఖలన్నీ కేసీఆర్ కుటుంబం వద్దే ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ప్రజల సొమ్ము లక్ష కోట్లను కేసీఆర్ కుటుంబం దోచేసి దాచుకున్నదని ఆరోపించారు. ప్రాజెక్టును కూడా సరిగా కట్టలేదన్నారు. తెలంగాణకు అప్పుల ఊబిలోకి నెట్టబడిందన్నారు. 2040ఏండ్ల వరకు ప్రతి తెలంగాణ బిడ్డపై లక్షకుపైగా అప్పు ఉందన్నారు. ఇదే దొరలపాలన అంటే. కానీ కాంగ్రెస్ కూడా ప్రభుత్వాలు నడిపించిందని, ఎన్నో ప్రాజెక్టులు శ్రీరాంసాగర్, జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్, సింగూరు కట్టామని ఎక్కడా అవి నేటికీ చెక్కు చెదరలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో లక్షలాది మంది పేదలకు భూములకు పంపిణీ చేశామన్నారు. ధరణి పేరుతో పేదల భూములను లాక్కుంటుందన్నారు. ధరణి వల్ల కేసీఆర్ కుటుంబానికి మాత్రమే లాభం జరుగుతుందన్నారు. మొదట ముఖ్యమంత్రి పదవి నుంచి దూరం చేసి, కేసీఆర్ తెలంగాణ ప్రజల నుంచి దోచుకున్న సొమ్మును మొత్తం తిరిగి కట్టిస్తామన్నారు. కేసీఆర్ దోచుకున్న ప్రతి రూపాయి మళ్లీ పేదల జేబులోకి చేరేలా చూస్తామన్నారు. తాను నరేంద్ర మోడీ కాదని చెప్పిన వాగ్దానాలు, హామీలు అన్ని నెరవేరుస్తామన్నారు. నరేంద్ర మోడీ పేదల బ్యాంక్ ఖాతాల్లో రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పారని, మరి ఒక్కరి ఖాతాలో అయినా ఒక్క రూపాయి అయినా జమ అయిందా చెప్పాలన్నారు. అదే అదానీ బ్యాంక్ ఖాతాల్లో మాత్రం కోట్ల రూపాయిలు చేరాయన్నారు. మనది వ్యక్తిగత కుటుంబ బంధమని, ఇది రాజకీయం బంధం కాదన్నారు. ఈ బంధం నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంకా గాంధీతో తమకు అనుబంధం ఉందన్నారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, చెప్పింది చేసి చూపిస్తామన్నారు. రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని అందుకే రైతు భరోసా పేరుతో రూ.15వేలు ప్రతి ఎకరాకు అందజేస్తామని, కౌలు రైతులకు సైతం రూ.12వేలు అందజేస్తామన్నారు. ఇల్లు లేని పేదలకు రూ.5లక్షల ఆర్థికసాయం అందజేస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల కరెంట్ అందజేస్తామన్నారు. యువవికాసం పథకం కింద విద్యార్థులకు కోచింగ్ ఫీజుల నిమిత్తం అందజేస్తామన్నారు. రాజీవ్ ఆర్యోగ భీమా పథకం కింద రూ.10లక్షలు అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలోని వృద్ధులకు చేయూత పథకం కింద రూ.4వేల పెన్షన్ ఇస్తామన్నారు. బీజేపీ నాలుగు టైర్లను కాంగ్రెస్ పార్టీ పంక్చర్ చేసిందన్నారు. అయితే ఇక్కడ 2శాతం ఓట్లు మాత్రమే వస్తాయని ఓబీసీ ముఖ్యమంత్రిని ఎలా చేస్తారని చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో ఎక్కడైతే పోటీ చేస్తుందో అక్కడ ఎంఐఎం పార్టీ అభ్యర్థులు ప్రత్యక్షమవుతారని ఎందుకో తమకు తెలుసన్నారు. వారంతా డబ్బులు తీసుకొని 24గంటలు బీజేపీకి మద్దతు పలుకుతారని ఆరోపించారు. సంబంధం లేని నియోజకవర్గాల్లో కూడా ఎంఐఎం అభ్యర్థులు ప్రత్యక్షమవుతారని చెప్పారు. అందుకే బీజేపీని ఓడిచేందుకు కాంగ్రెస్ నడుం బిగించిందన్నారు. ముందుగా తెలంగాణ గెలుస్తున్నామని, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్‌లో గెలుస్తున్నామని, 2014లో ఢిల్లీలో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్‌ను ఓడించి, తర్వాత ఢిల్లీలో బీజేపీ ఓడిద్దామని కలిసికట్టుగా అందరం ముందుకు సాగుదామన్నారు.



బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన ప్రజానీకం



సభ స్థలిపై కాంగ్రెస్ నేతలు

# రాహుల్ ఏ అర్హతతో రాజకీయాల్లోకి వచ్చాడు

◆ కెసిఆర్ కుటుంబాన్ని విమర్శించే అర్హత లేదు ◆ తాత ముత్తాతల నుంచి కుటుంబ పాలన మీది ◆ మీడియా సమావేశంలో ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్1 ప్రభాతవార్త:** తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తుందని అంటున్న రాహుల్‌గాంధీ రాజకీయ చరిత్ర ఏంటి.. ఆయన రాజకీయాల్లోకి ఏ అర్హతతో వచ్చాడని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌తో కలిసి మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ విలేఖరులతో మాట్లాడారు. తాత ముత్తాతల నుంచి రాజకీయ వారసత్వం మీకు ఉంటే ఉద్యమంలో కష్టపడి రాజకీయాల్లోకి వచ్చిన కెసిఆర్, కెటిఆర్ కుటుంబాన్ని విమర్శించే అర్హత రాహుల్‌కి లేదన్నారు. రాసిచ్చిన స్క్రిప్టు చదివే రాహుల్ ఒకసారి ఈ ప్రాంతంపై అవగాహన పెంచుకున్న తర్వాత మాట్లాడితే ఆయనకు మంచిదన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధిష్టానమని మంత్రి తెలిపారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధి, సోనియా గాంధి, రాహుల్‌గాంధీ వీరంతా ఒక్కటే కుటుంబమా కాదా? అని ప్రశ్నించారు. నీది కుటుంబ పరిపాలన కాదు కానీ కెసిఆర్‌ది కుటుంబ పాలనా అంటూ మాట్లాడే ఉందు తెలుసుకుని మాట్లాడాలి అన్నారు. రాహుల్ గాంధి రాశి ఇచ్చిన స్క్రిప్టు చదువుతూ తాను ఒక లీడర్ కాదు అని నిరూపించుకుంటున్నాడని దుయ్యబట్టారు. లక్ష కోట్లకు మించని కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని పేర్కొంటున్న రాహుల్‌కు ఉన్న అవగాహన చూస్తే జాలి కలుగుతున్నది. 1969 ఉద్యమంలో తెలంగాణ ప్రజలకు తీవ్రంగా అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ 2014లో కూడా రాష్ట్రం ఇచ్చినట్లే ఇచ్చి ఆలస్యం చేసి అనేకమంది తెలంగాణ ఉద్యమకారులను పొట్టన పెట్టుకుంది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ లేదా బిజెపి మాత్రమే అధికారంలో ఉండాలని వేరే పార్టీలను అణగదొక్కాలని ఆ రెండు పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయన్నారు. పోతిరెడ్డిపాడు, హంద్రీనీవా, ఆర్డీఎస్ నుంచి అక్రమగా నీటిని తరలించి తెలంగాణను ఎండబెట్టారని మీకు మరోసారి అవకాశం ఇవ్వాలా రాహుల్ అంటూ విమర్శించారు. మహారాష్ట్రలో బిఆర్ఎస్ ఎదుగుతుంటే ఓర్వలేక కుట్రలు కాంగ్రెస్, బిజెపి కలిసి కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. 3గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ పార్టీని ప్రజలే బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. రాహుల్ పదిసార్లు తెలంగాణలో తిరిగినా పొర్లు దండాలు పెట్టినా వారికి జిల్లాలో, రాష్ట్రంలో ప్రజల ఆదరణ ఉండదన్నారు. ఉమ్మడి జిల్లాలోని మొత్తం 14 సీట్లు గెలిచేది మేమే అని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి గురైన వ్యక్తి ఎర్రశేఖర్ అని తెలంగాణ ప్రజలందరికి తెలిసిపోయిందన్నారు. ఎక్కడైతే ఓడిపోతారో ఆ స్థానాల్లో బిసిలకు సీట్లు కేటాయించి మేమైతే సీట్లు ఇచ్చాము కానీ మీరు ఓడిపోయారు అని చెప్పేందుకు రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. జడ్చర్ల, మహబూబ్‌నగర్, దేవరకద్ర నియోజకవర్గాలలో పార్టీకోసం కష్టపడి పని చేస్తున్న బిసి నాయకులను కాదని అగ్రవర్ణాలకు టికెట్లను కేటాయించారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధియే ఆయనను లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో ఎర్రశేఖర్

## ప్రజలు ఎన్నికల ప్రక్రియపై

# పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, నవంబర్1, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకం, ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులదే కీలక పాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుధవారం ఉదయం నుండి వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పి.ఒ లకు, ఎ.పి.ఓలకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ పై జ్రల నమ్మకాన్ని నిలబెట్టడానికి ఎన్నికలు విస్వార్థంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడం ఎంతో అవసరమని సూచించారు. ఎన్నికలలో ముఖ్యంగా ఓటరు జాబితా, ఈ వి ఎం ఓటింగ్ మెషిన్లు, ఎన్నికల అధికారులు ముఖ్యమైన అంశాలనీ అన్నారు. పి ఓ, ఏ పి లకు ఎన్నికల నిర్వహణ కు కావలసిన సంపూర్ణమైన శిక్షణా అందిస్తున్నామని, ప్రిసైడింగ్ ఆఫీసర్ అన్ని నిబంధనలు తెలుసుకొని ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న తప్పు లేకుండా బాధ్యతయుతంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పిఓ, ఎపి ఓలు ఆ పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు నిర్వహించే పూర్తి అధికారం కలిగి ఉంటారని, తనపై తనకు ఒక గట్టి నమ్మకం, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనీ, ప్రజలు ఎన్నికల పై విశ్వాసాన్ని నిలబెట్టాలనే సంకల్పంతో పనిచేయాలన్సి ఉంటుందన్నారు. అందుకే ఎన్నికల నియమావళి, నిబంధనలు బాగా ఆకళింపు చేసుకోవాలని, అణువంత అనుమానం ఉన్న శిక్షణ ద్వారా నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బుధవారం ఉదయం నుండి బాలికలఉన్నత పాఠశాలలో ఉదయం 410మంది, మధ్యాహ్నం 500 మంది పి.ఓ, ఎ.పి.ఒ లకు మాస్టర్ ట్రైనర్ ల ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంలో జాకీర్ హుస్సేన్ నోడల్ అధికారి ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్, నుషితానోడల్ అధికారి ఈవిఎం మేనేజ్మెంట్, అధికారులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

# అభివృద్ధి, ప్రజాస్వామ్యం కాంగ్రెస్ ద్వారానే సాధ్యం

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ ఆనంద్‌కుమార్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 1 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో అభివృద్ధి, ప్రజాస్వామ్యం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని మున్సిపల్ కౌన్సిలర్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆనంద్‌కుమార్‌గౌడ్ బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకులతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో స్వతంత్రం లేదని, మంత్రి అరాచకం తట్టుకోలేక, కాంగ్రెస్ పథకాలు నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. గత పదేళ్ల నుంచి నేను బిఆర్ఎస్‌లో ఉంటూ పార్టీకి విధేయుడిగా పనిచేసినట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఎవరికి విలువ ఇవ్వడం లేదని, వార్డుల్లో ఏ చిన్నపని ప్రారంభం జరిగినా తనే వస్తే ఇక మేమెందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఎంతో సౌమ్యులని, ఆయన గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అప్రజాస్వామిక పాలనకు విసిగి వేసారిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ చేరికలు మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సంకేతాలు అని అన్నారు. సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, కౌన్సిలర్ లతాశ్రీ, నాయకులు అమరేందర్, రాజు, అనిత, లక్ష్మణ్ యాదవ్, చంద్రశేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్‌గౌడ్

# ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి



విసిలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 1 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల నామినేషన్లు, పోస్టల్ బ్యాలెట్, ఎక్స్పెండిచర్ తదితర అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ హాజరయ్యారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో నామినేషన్ల సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అదేవిధంగా అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సమర్పించాల్సిన తప్పనిసరి ఫారాలు తదితర అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్రంలోని రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు వివరించారు. అంతేకాక ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు చేసే వ్యయానికి సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణ, క్రిమినల్ యాంటిసిడెంట్స్, సి1 నుండి సి 2 ఫారాల ప్రచురణ, స్టార్ క్యాంపెనర్, ఈటిపిఎస్ తదితర అంశాలపై ఆర్‌ఓలు, ఏఆర్‌ఓల సందేహాలను నివృత్తి చేశారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి నుండి జిల్లా కలెక్టర్ జి. రవినాయక్‌తో పాటు, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, దేవరకద్ర రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ అనిల్‌కుమార్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జ్యోతి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రవీంద్రనాథ్, జిల్లా విద్యాశాఖ అధికారి, ట్రైనింగ్ అధికారి ఎ.రవిందర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు తదితరులు హాజరయ్యారు.

## ఎన్నికల అబ్జర్వర్ రాక: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్1 ప్రభాతవార్త:** ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ నారాయణపేట జిల్లాకు గురువారం ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జ ర్వర్ వస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్టాటిస్టిక్, వివిటి టీంలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు అన్ని రాజకీయ పార్టీల సభలు, సమావేశాలకు సంబంధించి అనుమతుల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. అలాగే వీవీటీ టీంలు ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రచారాలను చిత్రీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. అయితే ఎన్నికల ప్రచార సభలు, సమావేశాల అనుమతుల కోసం వివిధ రాజకీయ పార్టీల నుండి 37 దరఖాస్తులు వచ్చాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. సమావేశంలో ఎస్‌డిసి రాజేందర్‌గౌడ్ అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

● మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి: ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 01 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా సాధించి, గత ఐదేళ్లుగా అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నట్లు మారోమారు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి కోరారు. పట్టణ కేంద్రంలో బుధవారం సాయంత్రం పాదయాత్ర చేస్తూ వ్యాపారస్తులను కారు గుర్తుకు ఓటువేసి మరో సారి గెలిపించాలని కోరారు. మీ అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి సాధ్యమైందని మరోమారు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. శాంతియుతంగా,సామరస్యంగా వ్యాపారం చేసుకోవడానికి తాను తోడ్పాటు అందిస్తానని ప్రతి దుకాణానికి వెళ్లి వ్యాపారులను అభ్యర్థించారు. కార్యక్రమంలో భారసా నాయకులు విఠల్‌రావు, గందె చంద్రకాంత్, పట్టణ అధ్యక్షుడు విజయసాగర్,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీపాద, కన్నా, జగదీష్, కౌన్సిలర్ మహేష్, గురులింగం, మహమూద్, బండి శివరాం, బోయ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

**అయిజ, నవంబర్1,ప్రభాతవార్త:** పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగల పరిధిలోని ఈడిగోపల్లి గ్రామంలో బుధవారం జరిగింది స్థానిక ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈడిగోనిపల్లి గ్రామానికి చెందిన గొల్ల శరణప్ప 35 గ్రామంలో వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు,ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాలై తాగుడుకు బానిస అయ్యాడు.ఈ క్రమంలో మంగళవారం రాత్రి మద్యం మత్తులో పురుగుల మందు సేవించాడు.గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతునికి భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు అంటున్నారు.

## ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి



అమరచింత పట్టణంలో కేంద్ర బలగాలతో కవాత్ నిర్వహిస్తున్న పోలీసులు

**అమరచింత, నవంబర్1,ప్రభాతవార్త:** ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందికే శాంతియుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి కేంద్ర సాయిగా బలగాలతో కవాత్ నిర్వహించామని అమరచింత మండల ఎస్సై,జగన్మోహన్ తెలిపారు.బుధవారం అమరచింత మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి అమరచింత మెయిన్ రోడ్డు,కుమ్మరి వీధి,భగత్ సింగ్ నగర్,బస్టాండ్ రోడ్ మీదగా కేంద్ర బలగాలతో కవాత్ నిర్వహించామని, తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టామని ఆయన అన్నారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అలాగే ప్రజలు ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని ఎస్సై,జగన్మోహన్ కోరారు.

## రైతు బిడ్డను గెలిపిద్దాం..!

● వ్యవసాయనికి పెద్దపీట వేసింది తెలంగాణ ప్రభుత్వం

● మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజస్విని



నాచహల్లిలో ఇంటింటి ప్రచారంలో మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి,కూతురు తేజస్విని

**వనపర్తి ప్రతినిధి,నవంబర్1,ప్రభాతవార్త:** దేశానికి అన్నం పెట్టే రైతన్నలు ఆర్థికంగా ఎదిగినప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న నమ్మకంతో అనుక్షణం తపన పడే తెలంగాణ ప్రభుత్వం,రైతు బిడ్డ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని గెలిపించాలని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజస్విని ప్రజలను కోరారు.బుధవారం ఉదయం నాచహల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంను మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి,కూతురు తేజస్విని స్థానిక నాయకులతో కలిలి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అందులో ముఖ్య పాత్ర మంత్రి పింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గారిదన్నారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్,పంట పెట్టుబడుల కోసం రైతు బంధు పథకంను అమలుచేయడం తో పాటు రెండు విడతల్లో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వారు వివరించారు.రైతుల పక్షాన నిలబడే రైతు నాయకుడు మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్రావు,రఘువర్ధన్ రెడ్డి,మండల యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాము,ఎంపిటిసి ధర్మానాయక్,గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి,రైతు బంధు అధ్యక్షులు నరసింహ,నాయకులు మాధవరెడ్డి, శివన్న, వెంకటయ్య,నరసింహ,సతీష్‌గౌడ్, శేఖర్, వెంకటేష్, వెంకటేష్, సురేష్‌గౌడ్, సుదర్శన గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**మాగనూరు, నవంబర్01 ప్రభాతవార్త :** మాగనూరు మండలంలోని వర్కూరు గ్రామానికి చెందిన మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో 40 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు మక్తల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను, ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను, మోసపూరితమైన మాటలను ఇక ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వాకిటి శ్రీహరితో మక్తల్ అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ మోనమొల ఆశప్ప, వైస్ ప్రెసిడెంట్ పసల గౌరప్ప, పోర్ల వెంకటప్ప, ఊరుముందలి బుజ్జప్ప, ఉప్పరి శివప్ప, బుదెమోల తాయప్ప, ఊరు ముందలి శ్రీను, సాదు అంజప్ప, సాదు వెంకటప్ప, పుల్లరి వెంకటప్ప, పోర్ల వెంకటయ్య, కథల పోల నరసప్ప, దాసరి కిష్టమోల వెంకటప్ప, పెత్తిమపోల వెంకటప్ప బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# పనిచేసే బీఆర్ఎస్‌కే ఓటేయండి

● దేవరకద్ర బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

● భూత్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ఆల



తాటిపర్తిలో ఎమ్మెల్యే ఆలను గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు, ప్రజలు

**భూత్పూర్,నవంబర్1,ప్రభాతవార్త:** దేవరకద్ర బీఆర్ఎస్ అభ్యర్థి,సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం భూత్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండలంలోని తాటిపర్తి, కొత్తూర్,కరివెన,పెద్దతండాలలో ప్రచార జోరు కొనసాగించారు. ఎమ్మెల్యే ఆలకు ఆయా గ్రామాలు,తండాలలో ప్రజలు నీరాజనాలర్పించారు.తాటిపర్తిలో సర్పంచి ఆకుల వెంకటయ్య నేతృత్వంలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద గజమాలను వేసి ఘనంగా సత్కరించారు. కొత్తూర్‌లో సైతం ప్రజలు,అభిమానులు గజమాలతో సన్మానించారు.



కరివెనలో ప్రచారం రథంపై రోడ్‌షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆల

కరివెన,పెద్దతండాలలో ఎమ్మెల్యే ప్రచారం రథంపై ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ పనిచేసే సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో..ఏమి చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో తేల్చుకోవాలన్నారు.గడచిన పదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు.రైతు బంధు,దళితబంధు,రైతు బీమా,వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్తు,ఆసరా ఫించన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్,గృహలక్ష్మి వంటి పథకాలు ఎక్కడాలేవని స్పష్టం చేశారు.రెండు సార్లు సీఎంగా కేసీఆర్ తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు కృషిచేస్తున్నారన్నారు.ఈ సారి ప్రజలు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌కు అధికారం కట్టబెడితే రు.400లకే గ్యాస్ సిలెండర్, తెల్ల రేషన్‌కార్డుదారుల కుటుంబాలకు రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం సరఫరా,కేసీఆర్ బీమా పేరిట కొత్త స్కీం ప్రతి తెల్లకార్డు దారుకు రు.5 లక్షల బీమాను అమలు చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే ఆల టికెట్ లభించిన తొలిసారి భూత్పూర్ మండలంలో పర్యటిస్తున్నందున ఆయా గ్రామాల్లో ప్రజలు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఆలకు ఘన స్వాగతం పలికారు.అంతకు ముందు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎనిమిది వందల చరిత్ర కల్గిన భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరాలయంలో మహాశివుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

**కల్లబొల్లి కాంగ్రెస్‌ను నమ్మవద్దు : మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్**

ఎన్నికల ముందు ప్రజల ముందుకు వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్‌ను నమ్మకూడదని,పనిచేసే బీఆర్ఎస్‌కే తమ అమూల్యమైన ఓటు వేయాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించే ఎమ్మెల్యే ఆలకే ఓటు వేయాలని సూచించారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి**

గ్రామాలు,శివారు పల్లెలు,తండాలు బాగుపడాలన్నా,అభివృద్ధి చెందాలన్నా బీఆర్ఎస్ వల్లే సాధ్యమని భూత్పూర్ మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.ఎమ్మెల్యేగా గడచిన పదేళ్ల కాలంలో ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డారని పేర్కొన్నారు.భూత్పూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో మౌళిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే ఆల కృషి చేశారన్నారు.రాబోయే ఎన్నికలో అభివృద్ధికి బాటలు వేస్తున్న బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,సింగిల్ విండో చైర్మన్ కదిరేఅశోక్‌రెడ్డి,మండల రైతు బంధు అధ్యక్షుడు మొల్గర నర్సింహులుగౌడ్, వైఎస్ ఎంపిపి నరేష్‌గౌడ్,ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,మూస సాయిలుతో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,సత్తూర్ సురేష్‌గౌడ్,కౌన్సిలర్లు బాలకోటి,రామకృష్ణ,రాము రాథోడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం డీలర్ నర్సింహులు,హస్నాపూర్ నర్సింహులు,సత్తూర్ అశోక్ గౌడ్,గడ్డం రాములు, గడ్డం యాదయ్య,గడ్డం ప్రేమ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,గడ్డం బీమస్వామి,వంకగాళ్ల మునిస్వామి,బజార్ పరుశురాం,కొత్తూర్ సర్పంచి యాదయ్య, మాజీ సర్పంచి లక్ష్మయ్య,కరివెన ఉప సర్పంచి బాల్‌రెడ్డి,అమిస్తాపూర్ శివరాజ్,ఆగిరి సత్యం,ఆగిరి వెంకటేష్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి మీ కోసం పని చేస్తా

● వనపర్తి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి

● కాంగ్రెస్ పార్టీలో చేరిన 500 మంది నాయకులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మేఘారెడ్డి



మేఘారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**వనపర్తి ప్రతినిధి,నవంబర్1,ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో అవినీతి పాలనను అంతం చేసేందుకు ముందుకు వచ్చిన తనకు ప్రతి ఒక్కరు ఓటు వేసి ఆశీర్వదించాలని,మీ ఓట్లతో అధికారంలోకి వస్తే మీకోసం పని చేస్తానని వనపర్తి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 500 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికీ కండువాలుకప్పి సాధారంగా ఆహ్వానించారు.కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు లక్ష్మీ మంజుల,చంద్రశేఖర్ రెడ్డి లు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అవినీతిని అంతం చేయాలని,అందుకు మీరందరూ పూర్తి సహకారం అందించాలన్నారు.2009 కొల్లాపూర్ లో డిపాజిట్ రాని వ్యక్తి నేడు వనపర్తిలో నాకంటే కాంగ్రెస్.టిడిపిలో ఉన్న నాయకులు ముసలి ఎద్దులు అని వారికీ ఓటు వేసి ప్రయోజనం లేదని ఆయన ప్రచారం చేశారన్నారు.తనను గెలిపించాలని కోరడంతో ఆయన అభివృద్ధి చేస్తారని నమ్మిన వనపర్తి నియోజకవర్గం వర్గ ప్రజలు పాలు పోసి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నేడు అది పామైమనమే కాటేస్తోందని అభివర్ణించారు.గ్రామాల్లో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించి మనకు మధ్యనే తగాదాలు పెట్టి చూస్తున్న నాయకుడు ప్రస్తుత ఎమ్మెల్యే అని ఆయన పేర్కొన్నారు.అలాంటి నియంత ఎమ్మెల్యే ను మనము నేడు ప్రజాక్షేత్రంలో ఓడించాల్సిన టైం ఆసన్నమైందని...అందరూ కలిసికట్టుగా హస్తం గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ మధ్యనే బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఓ తెలుగుదేశం నాయకుడిని కేటీఆర్ మోస్ట్ రెస్పెక్టబుల్ పర్సన్ అని అభివర్ణించారని,వాస్తవంగా బిఆర్ఎస్ పార్టీలో చేరకముంతు ఆ నాయకుడు మోస్ట్ రెస్పెక్టబుల్ పర్సనేనని. .నేడు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న తర్వాత ఆయనకున్న విలువ కాస్త పోయిందని ఆయన పేర్కొన్నారు.గత పదేళ్ల కాలంగా వనపర్తిలో జరుగుతున్న అవినీతి పై ఏనాడు ఒక రోజు మాట్లాడని నాయకుడు నేడు వారి సరసన చేరి రాజకీయాలు చేయడంలోని ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు.శిష్యుడు ఎదుగుతుంటే జీర్ణించుకొని రావుల 2009 నుంచి నా గురువుగా చెప్పుకుంటున్న రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆయన శిష్యుడు ఎదుగుతుంటే చూడలేకపోతున్నాడని అంత కుళ్ళు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం మూడు ముసలెద్దులు వనపర్తిలో కొనసాగుతున్నాయని వారికందరికీ రెస్ట్ ఇవ్వాల్సిన రోజు ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు.అహర్నిశలు కష్టపడి ఖిల్లా ఘనపురం మండలంలోనికి సాగునీరు తీసుకువస్తే అందుకు సంబంధించిన బిల్లులు కూడా అందకుండా చేసిన మంత్రిని అందరం కలిసి ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ మారాడంటూ ప్రచారాలు చేసే వ్యక్తులకు వారి గతాన్ని ఒకసారి పరిశీలించుకోవాలన్నారు.ఖాదీ బోర్డులో పని చేసేటప్పుడు ట్రాక్టర్ల స్కామ్ చేసి పార్టీ నుంచి బహిష్కరింపబడిన ఘనత ఎవరిదో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.వనపర్తి నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించామని చెప్పుకునే నాయకులు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించిన గ్రామాలలో మేము ఓట్లు అడగకుండా ఉండాలని ఆయన సవాల్ విసిరారు.రానున్నది ఇందిరమ్మ రాజ్యమని ఇందిరమ్మ వస్తే ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ది చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.ఎన్నో పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.

**పార్టీలో చేరిన ముఖ్య నాయకులు:** ఖిల్లా గణపురం మాజీ మండల అధ్యక్షులు వెంకటయ్య మండల రైతు బంధు సమితి అధ్యక్షులు వెంకటరావు, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు క్యామ రాజు,వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి,తిరుమాలాయిపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మనాజీ పేట గ్రామ సర్పంచ్ సతీష్,ఉపసర్పంచ్ వెంకటేష్. సీనియర్ బిఆర్ఎస్ నాయకులు వెంకటంపల్లి మదన్మోహన్,తిరుమలయ్యపల్లి మామిడిమాడ ఖిల్లా ఘనపురం గ్రామాలకు చెందిన పలువురు వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ముందర తండా సర్పంచ్ రాధాకృష్ణ,మాజీ జెడ్పిటిసి తేనేటి రవీందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్,సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్‌రెడ్డి మాజీ సర్పంచ్ సభ్యసిల్లారెడ్డి మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్,ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్,లక్కాకుల సతీష్,ఖిల్లా గణపురం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి వివిధ పార్టీల నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ప్రజల కష్టాలు తెలిసిన వాడిని ఆశీర్వదించండి నిస్వార్థంగా సేవచేస్తా

● మహబూబ్‌నగర్ బిజెపి అభ్యర్థి మిథున్‌రెడ్డి



ప్రచారంలో పాల్గొన్న మిథున్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబర్ 01 ప్రభాతవార్త:** పాలమూరు ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా 20 ఏళ్లుగా నిస్వార్థంగా పాలమూరు ఎంపిగా ప్రజలకు సేవలు అందిస్తున్న మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి నాయకత్వంలో పెరిగిన వాడిని, నన్ను ఆశీర్వదించి గెలిపించండి నిస్వార్థంగా పాలమూరు ప్రజలకు సేవ చేస్తానని మహబూబ్‌నగర్ బిజెపి అభ్యర్థి మిథున్‌రెడ్డి అన్నారు. అప్పన్నపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో పూజల అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాటాడుతూ ఒక మచ్చలేని నాయకుడి పెంపకంలో పెరిగి పాలమూరు యువత ఆశయాలు సాధించుకునేందుకు నరెంద్రమోడీ పంపిన ప్రతినిధిగా మీ ముందుకు వస్తున్నానని చెప్పారు. బిజెపికి ఓటేసి గెలిపిస్తే పాలమూరులో ఎమ్మెల్యే ట్యాక్స్ ఉండదన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులతో నిర్మించిన అప్పనపల్లి బ్రిడ్జిని స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఫొటోలకు ఫోజులిచ్చి తాము చేసినవని చెప్పుకుంటున్నారని ప్రజలు గుర్తించాలని కోరారు. గ్రామ పంచాయతీలకు ప్రధాని నరెంద్రమోడీ కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకులబాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసరెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, జిల్లా కోశాధికారి పాండురంగారెడ్డి, అసెంబ్లీ ఇంఛార్జి అర్జిగట్లు అంజయ్య, వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షులు నారాయణయాదవ్, అరవింద్, శ్రీశైలం యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ యాదవ్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి, రాజుగౌడ్, మహిళామోర్చా జిల్లా నాయకురాలు యాదమ్మ, పద్మవేణి పాల్గొన్నారు.

## కారెక్కిన కాంగ్రెస్, బిజెపి నాయకులు

కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 1 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 300 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో చేరిన నయీమ్ ఆధ్వర్యంలో మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన నాయకులకు మంత్రి గులాబీ కండువాలు కప్ప స్వాగతం పలికారు. ఇప్పటికే పార్టీలో ఉన్న నాయకులు కొత్తగా చేరిన వారిని కలుపుకుపోయి పార్టీ ఘన విజయం సాధించేందుకు అందరు సమిష్టిగా కృషి చేయాలని మంత్రి సూచించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ షబ్బీర్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఇమ్రాన్, మోసిన్, రియాసత్ ఉన్నారు.

## మద్దూరు, కోస్గి పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 01 ప్రభాతవార్త:** మద్దూరు, కోస్గి పోలీస్ స్టేషన్లను నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను నేరుగా నా దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుని న్యాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ కేసులను క్లియర్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేష్‌కు వచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా చూడాలని వెంటనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో సిసి కెమెరాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రజలకు సిసి కెమెరాలపై అవగాహన కల్పించి స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది కష్టపడి బాగా పని చేయాలని, జిల్లాలో ఎన్నికలు నిస్పక్షపాతంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ గొడవలు సృష్టించే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని, పోలీస్ అధికారులు,సిబ్బంది బాధ్యతగావిధులునిర్వహించాలని ఎస్పీ తెలిపారు.

**అంతర్‌జిల్లా సంపల్లి చెక్‌పోస్టులు తనిఖీ చేసిన ఎస్పీ:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అంతర్‌జిల్లా సరిహద్దు కోస్గిలోని సంపల్లి చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమ నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, నిస్పక్షపాతంగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటర్లను ప్రలోభానికి గురిచేసే అక్రమ నగదు,మద్యం,బంగారం ఇతర విలువైన వస్తువులు రవాణా జరగకుండా చెక్ పోస్టుల దగ్గర భద్రత పెంచడం జరిగిందని, చెక్‌పోస్టు దగ్గర వచ్చిపోయే వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని చెక్‌పోస్టు దగ్గర అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు.చెక్‌పోస్టు దగ్గరపోలీస్ అధికారులు,సిబ్బందికి అన్ని సదుపాయాలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సమయానికి అన్ని అవసరాలు సమకూర్చాలని అధికారులకు సూచించారు. ఎస్పీతో పాటు డీఎస్పీ కె.సత్యనారాయణ,సిఐజనార్ధన్,ఎస్సైలుసురేష్, శ్రీనివాసులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం!

● జడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి

**అడ్డాకుల, నవంబర్ 01 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించి దేవరకద్ర నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకుందామని జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం అడ్డాకుల మండలం శాఖాపూర్ గ్రామంలో మండల నాయకులు స్థానిక నాయకులు,యువ నాయకులతో కలిసి ప్రజలతో మమేకమై గడప గడప తిరుగుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ నూతనంగా ప్రవేశపెట్టిన కెసిఆర్ మేనిఫెస్టో సబ్బండ వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరంగా తెలియజేస్తూ కారు గుర్తు అభ్యర్థి అయిన ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించుకుని దేవరకద్ర నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకుందామని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నాగార్జున్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ జయన్నగౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ బాలరాజు, సీనియ్ నాయకులు యువ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టిఆర్ఎస్ నాయకులు

## విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**వెల్దండ, నవంబర్ 01 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు వెల్దండ మండల పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో తరలి వెళ్లారు. బహిరంగ సభకు తరలివెళ్తున్న క్రమంలో జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కా ంగ్రెస్ నాయకులు పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, సంజీవ్‌కు మార్‌యాదవ్, జక్కుల చిన్నజంగయ్యయాదవ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరలివెళ్లిన వారిలో చంద్రమోహన్‌రెడ్డి, అలీ, గోళి మధుసూదన్‌రెడ్డి, జోగయ్య, ఎర్ర శ్రీనుతో పాటు పలువురు ఉన్నారు.



## బిజెపి,కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న బిజెపి, కాంగ్రెస్ నాయకులు

**ధరూర్, నవంబర్1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నర్సన్‌దొడ్డి గ్రామానికి చెందిన బిజెపి,కాంగ్రెస్ నాయకులు వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్మారెడ్డి వెంకటేష్‌రెడ్డి, చంద్రాములు, జగదీష్‌గౌడ్, రంగన్న, రంగన్న, పి. ఆంజనేయులు, బంటు వీరేష్, బంటురాముడు, రామాంజనేయులు, బంటు రవి, హనుమంతు,ఆంజనేయులు, చిన్నపాటి రంగన్న, సూరి, అశోక్, శివ, కురువ తిప్పన్న, కురువ గోవిందు, రాజు, సందుల గోవిందు, కుల్యా ఆంజనేయులు, కర్రెనాగన్న, వీరితో పాటు మరో 100 మంది ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ్, కురువ శ్రీను, ధరూర్ మండల పార్టీ యూత్‌అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెట్టెంపాడు,నాగర్‌దొడ్డి బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

**ధరూర్, నవంబర్1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెట్టెంపాడు, నాగర్‌దొడ్డి గ్రామాల బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు హనిమిరెడ్డి, సింగిల విండో డైరెక్టర్ బసిరెడ్డి, నాగర్‌దొడ్డి ఉపసర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో 100 మందితో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు రాష్ట్రాలలో కొట్లాట ఢిల్లీలో దోస్తానంతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ హయాంలో నిరుపేదల సంక్షేమానికి కృషి చేసిందని, కాంగ్రెస్ పార్టీ అభయహస్తం 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్లరాజశేఖర్‌రెడ్డి,గంజిపేట శంకరన్న, నల్లారెడ్డి, పాతపాలెం శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ శారద సురేష్, గంజిపేట తిమ్మన్న, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్, డిటిడిసి నరసింహులు, మాజీ ఎంపిటిసి నాగరాజు, తిమోతి ఉన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందాం..!



రామాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**ఇటిక్యాల, నవంబర్ 1,ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని అలాగే ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాం రెడ్డి ఆశీస్సులతో అల్లంపూర్ నియోజకవర్గం నుండి బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా మీ బిడ్డ మీ ముందుకు వచ్చారని ఈ నెల నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు.సోమవారం వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామంలో కిషోర్ భార్య అకాలమరణం చెందగా గ్రామానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగఢ తెలిపారు.గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి బలపరిచిన అధికార పార్టీ అభ్యర్థి విజయుడు కావడంతో ప్రజలు సంతోషంగా మద్దతు పలికారు.అనంతరం బుడమర్సు గ్రామంలో అభ్యర్థి విజయుడు గ్రామంలో తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ మంత్రి కేసీఆర్ 10సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు.మరోసారి మూడోసారి మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ను అధికారంలోకి తీసుకురావాలని అల్లంపూర్ లో నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రచార పర్వంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎర్రశేఖర్‌కు ఘన సన్మానం

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్1 ప్రభాతవార్త:** మండల కేంద్రం లో సింగిల్‌విండో ఛైర్మన్ పుట్టి ఈదప్ప స్వగృహంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో ఎర్రశేఖర్ ముందు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి కోసం ఎంతగానో పనిచేశా కాని నాకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను ఎన్నికల్లో నిలబెట్టి 25 లక్షలు ఖర్చు పెట్టించాడని మండి పడ్డారు. మళ్లీ నన్ను ఓడించడానికి సకల ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వీటన్నింటికి తట్టుకుని నా సొంత బలంతో నేను గెలి చానని ధీమా వ్యక్తం చేశారు. ఇది మానవత్వమా అని ప్రశ్నించారు. కుటిల రాజకీయాలు చేస్తూ, వర్గాలు సృష్టిస్తూ పార్టీలో చీలిక తెస్తూ అందరిని తొక్కాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మోసగాడని, కెసిఆర్ జాగ్రత్త సుమా అని ఎర్రశేఖర్ హితవు పలికాడు. త్వరలోనే నియోజక వర్గంలో ముదిరాజ్‌లను ఏకం చేసి, ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు అయిన సరాఫ్ నాగరాజు,సింగిల్ విండో ఛైర్మన్ పుట్టి ఈదప్ప,పేట జడ్పీటిసి అంజలి రాములు, గవినోళ్ల శ్రీనివాస్, ముదిరాజ్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో 2023 నవంబర్ 1న భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రశేఖర్ మాట్లాడుతూ మీరు అందరు ఐక్యతతో ఉంటే నాకు సముచిత స్థానం వస్తుందని కోరారు. ఉలిగుండం మహేష్ మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో ముదిరాజ్ బిడ్డ శ్రీహరికి ముదిరాజ్ సంఘం మద్దతు ఇవ్వాలని కోరారు. వత్తుగుండ్ల మాజీ సర్పంచ్ మ్యాకల హన్మంతు మాట్లాడుతూ పేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఎవరికి ఎలాంటి సహాయం చేయలేదని, కేవలం వాళ్ల సామాజిక వర్గానికి మాత్రమే లాభం చేశారని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. మద్దెల్‌బీడ్ సర్పంచ్ వెంకటప్పమాట్లాడుతూముదిరాజ్‌లు ఐక్యతతో ఉన్నామని మీరందరిని కలుపుకుని పోవాలని ఎర్రశేఖర్‌ను కోరారు. బాపనపల్లి మాజీ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా చేసిన మీకే నియోజకవర్గం లేకుండా అగ్రవర్ణ కులాలు చేశారు కాబట్ట గట్టిగా ఉండి మాకు మద్దతుగా ఉంటే మీ వెనుకే నడుస్తామని అన్నారు. ఇట్లాపూర్ ఆశన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే అహంకారం నచ్చడం లేని కరాఖండిగా ఎర్రశేఖర్‌కు తెలియజేశారు. చివరగా ఎర్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాకు నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పడానికి టిఆర్ఎస్ పార్టీలో చేరానని తెలిపారు. కార్యక్రమంలో మొగులప్ప, ముంకన్‌పల్లి మొగులయ్య, వెంకట్రాములు, లక్ష్మనప్ప, బాపన్‌పల్లి మాజీ సర్పంచ్ పుట్టి అంజి, ఎంపిటిసి శేఖర్, మోదీపూర్ రవి, కోయిల్‌కొండ సర్పంచ్ కృష్ణ, మెడేపల్లి మాణిక్యప్ప పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి రాహుల్ భరోసా

**- మృతి చెందిన కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్‌గాంధీ**

**కల్వకుర్తిరూరల్, నవంబర్ 01 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన కుమ్మరి చంద్రయ్య 2020లో అప్పుల బాధ భరించలేక పంటల కోసం తీసుకొచ్చిన పురుగుల మందును సేవించి తానువు చాలిం చాడు. బుధవారం కల్వకుర్తిలో నిర్వహించిన బహిరంగ సభకు హజరైన ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ రైతు చంద్రయ్య వ్యవసాయ సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబాన్ని అకస్మికంగా పరామర్శించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. మృతుడు చంద్రయ్య తనకున్న ఎకర వ్యవసాయ భూమితో పాటు కొంత మేర భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయ పంటలను సాగు చేసేవారని మృతుడి భార్య కుమ్మరి తిరుపతమ్మ రాహుల్‌గాంధీతో వివరించారు. పంట చేతికి రాకపోవడంతో సాగు కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు రాహుల్‌గాంధీతో వివరించారు. మృతుడి కుమారుడు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకా



రైతు సాగు చేసిన వ్యవసాయ భూమి పరిశీలనకు వెళ్తున్న రాహుల్‌గాంధీ



కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న రాహుల్‌గాంధీ

రాలు అందిస్తుందని, వ్యవసాయ భూమి సాగు చేసుకునేవిధంగా ఏర్పాటు చేయించా లని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి సాగు చేశారు. వ్యవసాయ పొలంలో బోరు వేయి స్తానని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కౌలు రైతుకు చెందిన వ్యవసాయ భూమిని రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డితో పాటు పలువురు నేతలు పరిశీలించారు. అంతకు ముందు కౌలు రైతు ఇంట్లో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్కలు భోజనం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత ఒక్కసారిగా గ్రామానికి రావడంతో గ్రామస్తులందరు రాహుల్ గాంధీని చూసేందుకు తరలివచ్చారు. బందోబస్తు ఇబ్బందులు ఏర్పడుతాయనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించే విషయాన్ని గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది.

# అభివృద్ధి చేస్తాను ఆశీర్వదించండి : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**వీపనగండ్ల, నవంబర్1,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో బుధవారం నాడు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నేను శాసనసభ్యునిగా ఎన్నికైన నాటి నుండి అనునిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ కరోనా సమయంలో కూడా ప్రజల మధ్యనే తిరిగాను.కరోనా తో రెండు సంవత్సరాలు ప్రతికూల పరిస్థితులు ఏర్పడిన మూడు సంవత్సరాలలో వీపనగండ్లమండలాన్ని అభివృద్ధిలో ముందు ఉంచానని అన్నారు.మండలానికి ఎమ్మార్వో మండల కాంప్లెక్స్ శంకుస్థాపన చేసుకున్నామని,20 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత నాయకులు గోవర్ధనగిరి నుండి వీపనగండ్ల రహదారిని పట్టించుకోలేదని,నేను మాట ఇచ్చిన ప్రకారం రహదారి పూర్తి చేస్తేనే వీపనగండ్ల మండల కేంద్రంలో ఓట్లు అడుగుతానని వాగ్దానం చేసిన



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు

నేను రహదారి పనులు పూర్తి చేసి ఇప్పుడు మిమ్మల్ని ఈ వేదిక నుండి ఓట్లు అడుగుతున్నానని చెప్పారు.గోవర్ధనగిరి నుండి వీపనగండ్ల రోడ్డు పూర్తి చేసామని తెలిపారు.రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి 145 కోట్లతో సింగోటం గోపల్ దిన్నె లింకు కెనాల్ మంజూరు చేసుకుని పనులు జరుగుతున్నాయని అన్నారు.సంగినేనిపల్లి గ్రామంలో తీర్ఘకాలిక సమస్య అయిన సైడ్ డ్రైనేజీ పూర్తి చేసి,నరసింహస్వామి గుట్టకు బీటీ రోడ్డు పనులు కూడా చేస్తున్నామని తెలిపారు.తూముకుంట గ్రామంలో గత నాయకుల నిర్లక్ష్యంతో ఆడపల్లి గౌరవాన్ని కాపాడలేని వాళ్ల ఈ రోజు ఆత్మగౌరవం గురించి మాట్లాడుతున్నారని వారి ఆత్మగౌరవాన్ని కాపాడి తూముకుంట వాగులో బ్రిడ్జి పూర్తి చేసుకుని ఈ మధ్యనే ప్రారంభించుకున్నామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రూపాయలు 400 వందల కి వంట గ్యాస్ సిలిండర్,తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని,ఆసరా పెన్షన్, వికలాంగులకు,వృద్దులకు,వితంతువులకు,ఇంటరి మహిళలకు,5016 రూపాయలు ఇస్తామని,కెసిఆర్ ఆరోగ్య భీమా 15 లక్షలు,జర్నలిస్టులకు 15 లక్షల రూపాయల వైద్య బీమా,పేద మహిళలకు 3000 రూపాయలు సౌభాగ్య లక్ష్మి రైతుబంధు 10000 నుండి 16 వేల రూపాయలు క్రమంగా పెంచుతామని,అర్హులైన ప్రతి పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని, దళితులకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దళిత బంధు ఇస్తామని,కొల్లాపూర్ ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అందుకే ఈ ఆత్మీయ సమ్మేళనం నుండి నన్ను ఆశీర్వదించి గెలిపించాలని మహిళలను కార్యకర్తలను కోరడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర హర్షవర్ధన్‌రెడ్డి

పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి నవంబర్ 30వ తారీఖు నాడు జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్కరు కారు గుర్తు పై ఓటు వేసి, వేయించాలి అనిఅన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగినేని అభిలాష్ రావు,బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,ఎంపీపీ కమలేశ్వరరావు,సింగల్ విండో చైర్మన్ రామన్ గౌడ్,వీపనగండ్ల స్థానిక ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,మండల రైతుబంధు సమన్వయ సమితి ముంత మల్లయ్య,కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాపల సాయి బాబు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు

**● అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**

**లింగాల, నవంబర్ 1 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాయని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాయవరం, వడ్డెరాయవరం, ధారారం గ్రామాలలో ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఏ గ్రామాల్లో చూసిన ఆనాటి ఇందిరమ్మ ఇళ్లు కనబడుతున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పెళ్లీడు వయసు వచ్చి పెళ్లి చేసుకున్న ఆడపడుచులకు



ప్రచారం నిర్వహిస్తున్న చిక్కుడు వంశీకృష్ణ



రూ.లక్షతోపాటు తులం బంగారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రాయవరం, వడ్డెరాయవరం గ్రామాలలో గువ్వల బాలరాజు పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి రైతులకు పోడు పట్టాలు ఇవ్వకుండా రైతులకు మోసం చేయడం జరిగిందన్నారు. అనంతరం కూరగాయల దుకాణం వద్ద వ్యాపారులతో ముచ్చటిస్తూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధి డిక్లరేషన్ చేసిన 6గ్యారంటీ స్కీమ్స్ మహాలక్ష్మి, రైతుభరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూతపై వివరించారు. మరోసారి మోసపోకుండా హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్, పూజారి వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెంట్ కష్టాల కాంగ్రెస్ కావాలా.. నిరంతర వెలుగుల బీఆర్ఎస్ కావాలా..

# మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి

**- ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబర్1, ప్రభాతవార్త:** గత పదేండ్లలో గ్రామాలను అభివృద్ధి బాటలో పయనించేలా చేశామని, కాంగ్రెస్ హయాంలో కనీసం తాగడానికి కూడా నీళ్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దుయ్యబట్టారు. ఊరుకొండ మండలం మాధారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వ్యవసాయానికి కరెంట్ సరిపోక రైతులు నానా ఇబ్బందులు పడేవారిని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ హయాంలో కరెంట్ గాని తాగు నీళ్లకు కాని కష్టాలు ఉన్నాయా ప్రజలు ఒకసారి ఆలోచించాలన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికే మద్దతుగా నిలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు చెప్పి కర్ణాటకలో అధికారంలోకి వచ్చి రైతులకు కనీసం 5గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రజలు నమ్మి మోసపోవొద్దని గోస పడుతామని చెప్పారు. తెలంగాణ వచ్చాక గ్రామాల రూపురేఖలు మారాయన్నారు.పారిశుధ్యం మెరుగైందని,రవాణా వ్యవస్థ,రోడ్లు, డ్రైనేజీలతో పల్లెల్లో పరిశుభ్రతకు నిలయాలుగా ఉన్నాయన్నారు. తెలంగాణ రాక ముం దు, వచ్చాక ఎంత అభివృద్ధి చెందిందని ప్రజలు గమనించాలన్నారు. మరో సారి కేసీఆర్‌సీఎం అవ్వాలంటేకారు గుర్తుకు ఓటేయాలని, పథకాలన్నీ కొనసాగలాంటే కేసీఆర్ ప్రభుత్వమే మళ్లీ రావాలని పిలుపునిచ్చారు. నియో జకవర్గంలో లక్ష మెజార్టీ సాధించే దిశగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# భాజపా ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం

**లింగాల, నవంబర్ 1 ప్రభాతవార్త:** భాజపా ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో బుధవారం డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. భాజపా సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా కార్యవర్గ సభ్యులు పసునూరి విష్ణుచారి, సురాపూర్ శక్తికేంద్రం ఇంచార్జి సాయిసాగర్, శక్తి కేంద్రం ఇంఛార్జి మహేష్, బూత్ అధ్యక్షుడు సంతోష్, రాయవరం బూత్ అధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.



## చేయి గుర్తుకే మా ఓటు..

**● కాంగ్రెస్‌లో చేరిన కల్లెపల్లి, సేవ్యానాయక్ తండావాసులు**

**● కండువా కప్పి ఆహ్వానించిన అనిరుధ్‌రెడ్డి**



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్1, ప్రభాతవార్త:** చేయి గుర్తుకే మా ఓటు అంటూ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. రాజాపూర్ మండలం బీబీ నగర్ గ్రామ పంచాయతీకి చెందిన సేవ్యానాయక్ తండా బీఆర్ఎస్ నాయకులు 20మంది కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా మల్లేపల్లి గ్రామస్తులు , సర్పంచ్ శంబాయి అశోక్,1వ వార్డు సభ్యుడు వెంకటయ్య,9వ వార్డు సభ్యుడు రాజుతోపాటు 100మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈమేరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. తనను గెలిపించి జడ్చర్ల అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ప్రతి కార్యకర్త, నాయకుడు శక్తి మేరకు కృషి చేయాలని కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మహిళలు అందచేయనున్న పథకాలను వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగాన మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రూ.500కే సిలిండర్ నెలకురూ.2500ప్రతి గృహిణి ఖాతాలో జమ చేయనున్నామన్నారు.

## కల్వకుర్తిలో విజయభేరి సభ సక్సెస్

**- వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**

**- కల్వకుర్తిలో రాహుల్‌గాంధీ సభతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త జోష్**

**కల్వకుర్తి, నవంబర్ 01 ప్రభాతవార్త:** రానున్న ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొని రావడానికి కాంగ్రెస్ అధిష్టానం, కాంగ్రెస్ శ్రేణులు ఎంతో జోష్‌గా తమ అభ్యర్థులను గెలిపించు కునేందుకు ముమ్మరంగా ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారా యణరెడ్డికి మద్దతుగా నిర్వహించిన బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవం త్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణలతో పాటుపలువురు నేతలు హజరయ్యారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి రాహుల్‌గాంధీ మాటలను విని రానున్న ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించు కునేందుకు నూతన ఉత్సాహంతో కేరింతలు వేశారు. భారీ బహిరంగ సభకు కార్యకర్తలు వేలాదిగా తరలిరావడంతో ఒక్కసారిగా కల్వకుర్తి ప్రాంతం కిక్కిరి సిపో యింది. కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు రాహుల్‌గాంధీ హాజరు కావడంతో కార్యకర్తల్లో కొత్త జోష్ పెరిగి కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి గెలుపు ఖాయమని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



